# مَا يَجُوزُ فِي الصَّلَاةِ

# 17. నమాజులో ధర్మబద్ధమైన విషయములు

**మతసిద్ధాంతం 255 :** నమాజులో దైవభీతితో ఏడ్చుట ధర్మబద్ధం.

عَنْ عَبْدِاللّٰهِ بْنِ الشِّخِّيْرِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: «رَأَيْتُ النَّبِيَّ ﷺ يُصَلِّيْ وَفِيْ صَدْرِهِ أَزِيْزٌ كَأَزِيْزِ الْمِرْجَلِ مِنَ الْبُكَاءِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوُدَ وَالنَّسَائِيُّ.

హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ షిఖ్‌ఖీర్ (రజీ) గారు ఇలా ఉల్లేఖించారు :నేను మహాప్రవక్త (స.అ.సం.) గారిని నమాజు చేయుచుండగా చూచాను. నమాజులో ఏడ్చుట వలన ప్రవక్త (స.అ.సం.) గారి గుండెలో నుండి కుండలో ఏదైనా వస్తువు ఉడుకునట్టి శబ్దము వచ్చుచుండెను. (అహ్మద్, అబూదావుద్, నసాయి)

**మతసిద్ధాంతం 256 :** కష్టము మరియు నష్టము కలిగించు వస్తువును నమాజులోనే ఉండి చంపివేయుట ధర్మబద్ధము.

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: أُقْتُلُوا الْأَسْوَدَيْنِ فِي الصَّلَاةِ الْحَيَّةَ وَالْعَقْرَبَ. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْدَاوُدَ.

హజ్రత్ అబుహురైరా గారు అంటున్నారు. దైవప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "నమాజులో పాము మరియుతేలును చంపివేయుడు" (అహ్మద్ మరియు అబుదావూద్)

**మతసిద్ధాంతం 257 :** అనివార్య పరిస్థితిలో సిజ్‌దా చేయు స్థలము నుండి మట్టి లేక కంకర మొదలగు వానిని తొలగించవలసి వచ్చినప్పుడు నమాజు మధ్యలో ఒక సారి మాత్రము అలా చేయవచ్చును.

عَنْ مُعَيْقِيْبٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ فِي الرَّجُلِ الَّذِيْ يُسَوِّي التُّرَابَ

https://teluguislam.net

حَيْثُ يَسْجُدُ قَالَ : إِنْ كُنْتَ فَاعِلاً فَوَاحِدَةً. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ ముఐఖీబ్ (రజి) గారు ఇలా తెలిపారు : మహాప్రవక్త (స.అ.సం.) గారు సిజ్దా స్థలములో మట్టిని తొలగించువాని విషయంలో మాట్లాడుతూ "అత్యవసరమైనచో కేవలము ఒకసారి చేసుకోవచ్చును," అనిరి. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 258 :** ఇమాంకు అతని తప్పును తెలుపుటకు పురుషులు సుబ్‌హానల్లాహ్ అని చెప్పవలెను. కాని స్త్రీలు కేవలం తమ అరచేతులను కొట్టి శబ్దము చేయవలయును.

**మతసిద్ధాంతం 259 :** నమాజ్ చేయు వ్యక్తి నమాజు చదవని వ్యక్తికి సూచించ అవసరిం వచ్చినచో, ఉదా|| పిల్లలను నిప్పుకు సమీపముగా వెళ్ళకుండా నిరోధించవలసి వచ్చినప్పుడు, పురుషుడు 'సుబ్‌హానల్లాహ్' అనిపలకాలి స్త్రీ అరచేతులతో చప్పుడు చేయవలయును.

عَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللهِ ﷺ : مَنْ نَابَهُ شَيْءٌ فِي صَلَاتِهِ فَلْيُسَبِّحْ فَإِنَّمَا التَّصْفِيْقُ لِلنِّسَاءِ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ సహల్‌బిన్‌సాద్ (రజి) గారు అంటున్నారు. దైవ ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా ప్రవచించారు. "ఎవరికైనా నమాజులో ఏదైనా అవసరము కలిగితే, పురుషుడు సుబ్‌హనల్లాహ్ చెప్పవలయును. కాని స్త్రీ అరచేతులు కొట్టి శబ్దము చేయవలయును. (బుఖారీ, ముస్లిం)

**మతసిద్ధాంతం 260 :** నమాజులో పిల్లలను ఎత్తుకొనుట వలన నమాజు చెడిపోదు.

عَنْ أَبِي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : رَأَيْتُ النَّبِيَّ ﷺ يَؤُمُّ النَّاسَ وَأُمَامَةُ بِنْتُ أَبِي الْعَاصِ عَلَىٰ عَاتِقِهِ فَإِذَا رَكَعَ وَضَعَهَا وَإِذَا رَفَعَ مِنَ السُّجُوْدِ أَعَادَهَا مُتَّفَقٌ عَلَيْهِ

హజ్రత్ అబుఖతాదా (రజి) గారు ఇలా తెలిపారు. నేను మహాప్రవక్త (స.అ.సం.) గారిని నమాజు చేయు చుండగా చూచితిని. అబుల్‌ఆస్ గారి కుమార్తె ఉమామా (రజి) (అనగా ప్రవక్తగారి మనుమరాలు) ఆయన భుజములపై కూర్చుని ఉండెను. రుకూ చేయునప్పుడు వారు ఉమామా (రజి) ను దింపివేసేవారు. మరి సజ్దా పూర్తి అయిన పిదప తిరిగి ఎత్తుకొనేవారు. (బుఖారీ, ముస్లిం)

https://teluguislam.net

**మతసిద్ధాంతం 261 :** ఏదైనా ఆపద కలిగినప్పుడు ఫరజ్ నమాజ్ నందు, ప్రత్యేకముగా ఫజరు నమాజు యొక్క ఆఖరి రకాతులో ఖౌమాలో నిలబడి రెండు చేతులు ఎత్తి పెద్ద గొంతుతో ముస్లింల మేలు కొరకు ప్రార్ధించుట మరియు శత్రువుల కొరకు శపించుట ధర్మబద్ధం.

**మతసిద్ధాంతం 262 :** ముఖ్తదీలు నమాజు నందు ఇమాం ప్రార్ధనకు 'ఆమీన్' చెప్పవచ్చును. వితరు నమాజు సిద్ధాంతముల అధ్యాయములో 332 సిద్ధాంతము కింద హదీసు చూచుకొనుడు.

**మతసిద్ధాంతం 263 :** విపరీతమైన వేడి వలన సిజ్దా చేయు స్థలము వేడిగా ఉండే గుడ్డ పెట్టుకొని నమాజు చేయవచ్చును.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنَّا نُصَلِّيْ مَعَ النَّبِيِّ ﷺ فَيَضَعُ أَحَدُنَا طَرَفَ الثَّوْبِ مِنْ شِدَّةِ الْحَرِّ فِيْ مَكَانِ السُّجُوْدِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) గారు ఇలా తెలిపారు. మేము దైవప్రవక్త (స.అ.సం.) గారి తోబాటు నమాజు చేసే వారము. మరియు సజ్దా స్థలము బాగుగా వేడెక్కి వున్నప్పుడు గుడ్డను పరుచుకొనేవాళ్ళము. (బుఖారీ)

**మతసిద్ధాంతం 264 :** పాదరక్షలు శుభ్రముగా ఉన్నచో వాటితోనే నమాజు ఆచరించ వచ్చును.

عَنْ سَعِيْدِ بْنِ زَيْدٍ قَالَ سَأَلْتُ أَنَسًا أَكَانَ النَّبِيُّ ﷺ يُصَلِّيْ فِيْ نَعْلَيْهِ؟ قَالَ نَعَمْ. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ సఈద్ బిన్ జైద్ (రజి) గారు ఇలా అంటున్నారు. నేను హజ్రత్ అనస్ (రజి) గారిని అడిగాను. "దైవప్రవక్త (స.అ.సం.) గారు పాదరక్షతోనే నమాజు చేసుకొనెడివారా? "అవును"అని అనస్ (రజి) గారు జవాబు చెప్పారు. (బుఖారీ, ముస్లిం)

https://teluguislam.net